25-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అడుగడుగునా తండ్రి శ్రీమతంపై నడుచుకోవడము, తండ్రి శిక్షణలను ధారణ చేయడము, ఇదే మీపై మీరు కృప చూపించుకోవడము"

ప్రశ్న:- చక్రవర్తి అయిన పిల్లవాడు మరియు సలహాదారుడైన తండ్రి, ఇరువురూ ఈ సమయంలో ప్రతి ఒక్కరితో పాటు ఉన్నారు - ఎలా?

జవాబు:- చక్రవర్తి అయిన పిల్లవాడు కామ వికారము మరియు సలహాదారుడైన తండ్రి క్రోధము. ఇరువురికీ పరస్పరంలో చాలా లోతైన సంబంధం ఉంది. మనుష్యులందరూ ఈ సమయంలో ఈ రెండింటికీ వశీభూతులై ఉన్నారు. ఒకవేళ ఎవరైనా తండ్రికి పిల్లలుగా పిలవబడి, మళ్ళీ కామానికి లేక క్రోధానికి వశీభూతులైతే తండ్రికి నింద తీసుకొచ్చేవారిగా అవుతారు. నిందను తీసుకొచ్చే పిల్లలు తమ అదృష్టానికి అడ్డుగీత గీసుకుంటారు. బాబా అంటారు, మధురమైన పిల్లలూ, ఈ శత్రువులను జయించండి. క్రోధం కోసం ఏమి చెప్తారంటే - ఎక్కడైతే క్రోధం ఉంటుందో, అక్కడ నీటి కుండలు కూడా ఎండిపోతాయి.

గీతము:- బాల్యపు రోజులను మర్చిపోకండి... (బచ్పన్ కే దిన్ భులా నా దేనా...)

ఓంశాంతి. సభలో ఎవరు వచ్చారో పిల్లలకు తెలుసా? తండ్రి మరియు దాదా కలిసి వచ్చారు. ఒకవేళ సాకారులైతే తండ్రి పేరుగా, దాదా పేరుగా ఉండాలి. ఇది అద్భుతమైన గుర్తు. ఎవరు వచ్చారు? శివబాబా వచ్చారు అని పిల్లల బుద్ధి చెప్తుంది. స్వర్గ రచయిత ఒక్క తండ్రి మాత్రమే, ఇద్దరు కాదు. అయితే, సహాయకులు తప్పకుండా లభిస్తారు. తండ్రి మరియు పిల్లలు - ఇరువురి ద్వారా పని జరుగుతుంది. బలిహారం తండ్రిది, అలాగే బలిహారం పిల్లలది, ఈ దాదా కూడా సంతానం అయ్యారు కదా. ఇక్కడ మీరు క్లాసులోకి వస్తారు. సభ అనే పదం కూడా సామాన్యమైనదే. సభలైతే చాలా ఉంటాయి, ఇది భగవంతుని పాఠశాల. తప్పకుండా ఈ జ్ఞానాన్ని విని ధారణ చేస్తున్నారు, వీరి ముఖం ప్రఫుల్లితమవుతూ ఉంది అని అన్ని వైపులా చూడడం జరుగుతుంది. వింటూ-వింటూ సంతోషపు పాదరసం పైకి ఎక్కుతుంది. హద్దు యొక్క తండ్రి, టీచరు, గురువులు కూడా ఉంటారు. వీరు అనంతమైన తండ్రి, టీచరు. వీరు ఈ రోజు మీకు చదివిస్తున్నారంటే ఎంతగా సంతోషం యొక్క పాదరసం పైకి ఎక్కాలి. పిల్లలు కూడా అనేకమంది ఉన్నారు. శివ భగవానువాచ లేక శివాచార్య అని కూడా అనవచ్చు. వారు జ్ఞానసాగరుడు. శివాచార్యుని తర్వాత మళ్ళీ శంకరాచార్యులు వస్తారు. సన్యాసం కూడా రెండు రకాలుగా ఉంటుంది. ఇది సతోప్రధాన దేవీ-దేవతలుగా అయ్యేందుకు సన్యాసము. ఇది సహజ యోగము. తండ్రి ఈ దాదా తనువులోకి వచ్చారు, అందుకే బాప్ దాదా అని అనాల్సి ఉంటుందని మీకు తెలుసు. మనవలు ఉంటారు కదా. అక్కడ సాకార తండ్రులే తాతలుగా, ముత్తాతలుగా అవుతారు. ఇక్కడ ఉన్నది నిరాకార తాతగారు. బాబా వీరిలో ప్రవేశించి మీకు వినిపిస్తారు. ఎవరైతే బ్రాహ్మణ కులానికి చెందినవారిగా అయ్యారో, వారు ఈశ్వరీయ సంతానము. ఓ పరమపిత పరమాత్మా, మేము మీకు చెందినవారిగా ఉండేవారము, తర్వాత 84 జన్మల పాత్రను అభినయించాము అని అంటారు. ఎంత సహజమైన విషయము. లౌకికంలో కూడా తండ్రికి 5-7 మంది పిల్లలు ఉన్నట్లయితే, వారిలో ఒకరిద్దరు కుపుత్రులుగా ఉంటారు. ఈ తండ్రికి ఎంత మంది పిల్లలు ఉన్నారు, మరి ఎంత మంది కుపుత్రులుగా మరియు సుపుత్రులుగా ఉంటారు. కొందరిలో కామము, కొందరిలో క్రోధము ప్రవేశిస్తుంది. ఇంట్లో ఏ ఒక్కరికి కోపం వచ్చినా సరే, కొట్లాట జరిగిపోతుంది. క్రోధం కల వ్యక్తి ఇంటిని చాలా దుఃఖమయంగా చేసేస్తాడు. ఇక్కడ కూడా ఎవరిలోనైనా క్రోధం యొక్క భూతం ఉన్నట్లయితే, శివబాబాకు నింద తీసుకొచ్చినవారిగా అయినట్లు కదా. తండ్రి పేరును అప్రతిష్ఠపాలు చేస్తారు అనగా తమ అదృష్టానికి అడ్డుగీత గీసుకుంటారు. క్రోధం చాలా పెద్ద భారీ శత్రువు, ఎక్కడైతే క్రోధము, కలహ క్లేశాలు ఉంటాయో, దానిని నరకము అని అంటారు. క్రోధము ఇంటిలో ఉన్న కుండలోని నీరును కూడా ఆవిరి చేసేస్తుందని అంటారు. కావున తండ్రి అర్థం చేయిస్తారు, ఎవరిలోనైతే క్రోధం ఉందో, వారికి ఏం శ్రీమతం లభిస్తుందంటే, క్రోధంతో ఎవరినీ దుఃఖితులుగా చేయకండి లేదంటే అదృష్టానికి అడ్డు గీత పడుతుంది, పదవి భ్రష్టమవుతుంది, ఈశ్వరీయ సంతానానికి బదులుగా ఆసురీ సంతానంగా అయిపోతారు. దైవీ స్వరాజ్యము మీ ఈశ్వరీయ జన్మ సిద్ధ అధికారము అని ఇక్కడ రాసి ఉంటుంది. సత్యయుగం యొక్క పూర్తి వారసత్వం తీసుకోవడము మీ హక్కు. పూర్తి వారసత్వాన్ని తీసుకొని లక్ష్మీ-నారాయణులుగా అవ్వాలి. ఒకవేళ ఎవరైనా స్వర్గంలో ప్రజలలోకి వచ్చినా కానీ అహో సౌభాగ్యము. రావడమైతే వస్తారు కదా. నెమ్మది-నెమ్మదిగా స్థాపన జరుగుతూ ఉంటుంది. తర్వాత వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుంది,

కంకణం కట్టండి. ఎవ్వరూ దాగి ఉండలేరు.

ఇప్పుడు మీరు ఈశ్వరీయ సంతానము. బాబా అడుగుతారు - మీ కులము పెద్దదా, దైవీ కులము పెద్దదా? ఉన్నతమైనది ఏది? (బ్రాహ్మణులది) మనం దేవతలను కూడా అంత ఉన్నతులు అని అనము. బ్రాహ్మణులు ఈశ్వరీయ కులానికి చెందినవారు. వీరు భారత్ ను స్వర్గంగా చేస్తారు. బ్రాహ్మణులను పిలక అని అంటారు. వాస్తవానికి శివుని మందిరాన్ని ఎత్తైన పర్వతం పైనే నిర్మించాలి. కానీ ఈ రోజుల్లో ఎవ్వరూ వెళ్ళలేరు కావున పట్టణాలలో నిర్మిస్తున్నారు. ఉన్నతోన్నతమైనవారు శివబాబా కనుక వారి మందిరం కూడా ఉన్నతమైన శిఖరంపై ఉండాలి. ఇప్పుడు చూడండి ప్రపంచం పరిస్థితి ఎలా అయిపోయింది. అందరూ పతనం అయిపోయారు. తండ్రి వచ్చి అందరినీ సంపన్నులుగా చేస్తారు. సంగమయుగంలో మీరంతా సంపన్నులుగా అవుతారు. పూర్తి 63 జన్మలు నరకవాసులుగా అయ్యారు. ఖచ్చితమైన లెక్క ఉంది. 21 జన్మలు మీరు స్వర్గంలో రాజ్యం చేసారు, ఆ తర్వాత 63 జన్మలు పడిపోతూ వస్తారు. కళలు తగ్గిపోతూ ఉంటాయి. ఇప్పుడు ఏ కళ మిగల్లేదు. మట్టిలో పడి ఉన్నారు. గాడిద పిల్లను ఆభరణాలతో ఎంతగా అలంకరించినా, అది మళ్ళీ వెళ్ళి మట్టిలో పొర్లుతుంది అన్న నానుడి ఉంది కదా. ఇది కూడా ఈ సమయానికి చెందిన నానుడే. బాబా అంటారు, నేను మిమ్మల్ని ఇలా లక్ష్మీ-నారాయణులుగా అవ్వమని అలంకరిస్తాను, మళ్ళీ వికారాలు మట్టిలో పడేస్తాయి. క్రోధం యొక్క ధూళి విసిగిస్తూ ఉంటుంది. క్రోధం కలవారు చాలామంది ఉంటారు. హింస కూడా క్రోధం కదా. క్రోధం లేకుండా దాడి చేయలేరు. ప్రాపర్టీలో భాగం లభించకపోతే, కోపమొస్తే, సోదరుడిని కూడా హతమార్చేస్తారు. ఈ కొట్లాట క్రోధంతో మొదలవుతుంది. తండ్రి అర్థం చేయిస్తారు, ప్రియమైన పిల్లలూ, క్రోధం చేయకండి లేదంటే అదృష్టానికి అడ్డు గీత పడుతుంది మరియు ఎవరైతే సహచరులు ఉంటారో, వారి అదృష్టానికి కూడా అడ్డు గీత పడుతుంది. క్రోధంలోకి వచ్చి అంటారు, నీవు మా ఇంటికి వచ్చావంటే హతమార్చేస్తాను అని.

ఇప్పుడు తండ్రి మాతలైన మిమ్మల్ని ముందు పెడతారు. మేము కల్ప-కల్పము శివశక్తులు అవుతాము అని మీకు తెలుసు. శివబాబా వచ్చి మనల్ని తమవారిగా చేసుకుంటారు. పిల్లలైన మీరు లేనట్లయితే ఒంటరిగా శివబాబా కూడా ఏం చేస్తారు. శివశక్తులైన మీరు భారత్ లో ప్రసిద్ధమైనవారు. మీ స్మృతిచిహ్న మందిరాన్ని చూడనట్లయితే, ఆబూలో చూడండి. అది ఖచ్చితంగా మీ స్మృతి చిహ్నమే. ఏనుగుపై సవారీ చేసేవారి చిత్రాలు కూడా ఉన్నాయి. విచిత్రం ఏమిటంటే మీ నివాసం కూడా ఇక్కడే ఏర్పడింది. శివ జయంతిని జరుపుతున్నారు అంటే తప్పకుండా వారు వచ్చి ఉంటారు కదా. ఎప్పుడు మరియు ఎలా వచ్చారో తెలుసా? ఎవరైతే భారత్ ను వజ్రతుల్యంగా చేసారో, వారి కర్తవ్యం గురించి తెలియదు. దేవతలే ఇంతకుముందు బ్రాహ్మణులుగా ఉండేవారు, ఆ బ్రాహ్మణులే వజ్రతుల్యంగా తయారవుతారు. ఏ బ్రాహ్మణులైతే సహాయం చేసారో, వారు దేవతలుగా అయ్యారు. మీరు అందరి కర్తవ్యం గురించి అర్థం చేయించవచ్చు. కానీ చాలా కొద్దిమందే అర్థం చేసుకుంటారు, ఎందుకంటే రాజధానికి లిమిట్ ఉంది కదా, అందుకే కోట్లలో కొందరు అని అంటారు. మమ్మా-బాబా అని అంటూ కూడా మళ్ళీ మర్చిపోతారు. ఓహో మాయ! నీవు ఎంత శక్తిశాలివి. ఇదైతే జరుగుతూనే ఉంటుంది. పెద్ద-పెద్ద కమాండర్లు కూడా మరణిస్తారు. తూటా తగులుతుంది. సిపాయిలైతే అనేక మంది మరణిస్తారు. ఎప్పుడైతే పెద్ద-పెద్దవారు మరణిస్తారో, అప్పుడు - శివశక్తి సైన్యంలో ఫలానావారిని మాయ హతమార్చింది అని హాహాకారాలు జరుగుతాయి. ఇది మళ్ళీ జరగాల్సిందే. పాదచారులు మరణిస్తే, వారి గురించి అంత ఆలోచన ఉండదు. మహారథి కోసం అందరూ అంటారు, అయ్యో, మాయ వీరిని హతమార్చింది అని. అలాగని స్వర్గంలోకి వెళ్ళరని కాదు, రావడం వస్తారు కానీ పదవి భ్రష్టమైపోతుంది. అందుకే బాబా అంటారు, ఆ లైనులోకి వెళ్ళకండి. కల్పక్రితం ఎవరైతే వెళ్ళారో, వారైతే వెళ్ళి తీరుతారు. ఫలానావారు 4 సంవత్సరాల నుండి రెగ్యులర్గా వచ్చేవారు, తర్వాత మాయ పట్టుకుంది అని సమాచారం రాస్తారు. ఎలాగైతే ఈగ చనిపోతే దానిని చీమలు ఒక్కసారిగా తినేసి సమాప్తం చేస్తాయి. మాయ యొక్క 5 భూతాలు వారిని సర్వనాశనం చేసేస్తాయి.

ఇప్పుడు పిల్లలైన మీకు అందరి కర్తవ్యం గురించి తెలుసు. ఇస్లాములు, బౌద్ధులు, క్రిస్టియన్లు ఎన్ని జన్మలు తీసుకుంటారు, అది కూడా మీకు తెలుసు. బుద్ధి తాళం ఎంతగా తెరుచుకుంది, జ్ఞానం యొక్క శక్తివంతమైన మూడవ నేత్రం లభించి ఉంది. బాబా అంటారు - గీత అన్నింటికన్నా ముఖ్యమైనది. మిగిలినవన్నీ దాని పిల్లలు. గీత తల్లి-తండ్రి వంటిది. గీత తల్లి మరియు శివుడు తండ్రి. వీరి నుండి మనం జన్మిస్తున్నాము. అలాగే మిగిలిన శాస్త్రాలన్నీ దీని నుండి జన్మిస్తాయి. ఎలాగైతే ఆత్మల హెడ్ అయిన శివబాబా అందరికన్నా పైన ఉన్నారో, అలాగే అన్ని శాస్త్రాల కన్నా పైన సర్వశాస్త్రమయీ శిరోమణి శ్రీమద్భగవద్గీత ఉంది. కేవలం కృష్ణ భగవానువాచ అని రాయడంతో మొత్తం గీత యొక్క ప్రభావాన్ని అంతా పోగొట్టేసారు. ఇది కూడా డ్రామాలో ఉంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, నిరంతరం శివబాబాను

స్మృతి చేస్తూ ఉండండి. ఎవరైతే తండ్రి శ్రీమతంపై పూర్తి రీతిలో నడుచుకుంటూ ఉంటారో, వారి స్మృతి కూడా వృద్ధి చెందుతూ ఉంటుంది. ఎంతగా ఆజ్ఞాకారులుగా, నమ్మకస్థులుగా ఉంటారో, అంతగా అంటారు - బాబా, నేను మీపై బలిహారమైపోతాను అని. దేహ-సహితంగా అన్నీ మర్చిపోయి ఒంటరిగా అవ్వాలి. అంతగా సన్యాసం చేయాల్సి ఉంటుంది. పూర్తిగా బంధనముక్తులుగా ఉన్న పిల్లలు చాలా మంది ఉన్నారు. వస్తూ ఉంటారు కానీ మోహం యొక్క పురుగుల వలె ఉంటారు. పతి లేక పిల్లల పట్ల మోహం ఉన్నట్లయితే శివబాబాతో బుద్ధియోగం జోడించలేరు. ఎప్పటివరకైతే సత్యమైన హృదయంతో సాహెబుపై బలిహారం అవ్వరో, అప్పటివరకు బుద్ధియోగాన్ని జోడించలేరు. ఎన్ని ప్రగల్భాలు పలికినా, ఇందులో పూర్తి బలిహారం కావాలి. పూర్తి ట్రస్టీలుగా అవ్వాలి. అడుగడుగులోనూ శ్రీమతం తీసుకోవాల్సి ఉంటుంది. శివబాబాకు లెక్కాపత్రాన్ని పంపించే పిల్లలు చాలామంది ఉన్నారు. వారు అడుగుతారు, వివాహం చేయించవచ్చా, ఇల్లు కట్టుకోవచ్చా అని. బాబా అంటారు, కట్టుకుంటే కట్టుకోండి, పర్వాలేదు, ఎప్పుడూ వద్దు అని అనరు. ఎప్పుడైతే నష్టోమోహులుగా అయిపోతారో, అప్పుడిక అడగాల్సిన అవసరం కూడా ఉండదు. అలాగని, ఒకవేళ ఎవరైనా వికారాలలోకి వెళ్ళనా... అని అడిగితే, సరే వెళ్తే వెళ్ళండి అని అనరు. అలా కాదు, దానిని మూర్ఖత్వం అని అంటారు. అయితే, ఏ విషయంలోనైనా నష్టం లేకపోతే, చేస్తే చేయండి. నష్టోమోహులుగా ఉన్నట్లయితే ఏది కావాలనుకుంటే అది చేయండి. తండ్రికి తెలుసు, మీరు సేవలో తత్పరులై ఉంటారు, తండ్రిని ఫాలో చేస్తూ ఉంటారు అని. ఈ పాత పిల్లలందరూ బలిహారమై ఉన్నారు కదా. బలిహారానికి కూడా మహిమ ఉంది. నిజానికి అందరూ పేదవారు. మాతలు చాలా మంచివారు, వీరు బలిహారం అవ్వడానికి ఏముంది. షావుకార్లు బలిహారం అవ్వాల్సి ఉంటుంది. స్త్రీకైతే ఏమీ ఇవ్వరు. ఎవరో అరుదుగా స్త్రీ పేరు మీద అంతా వీలునామా చేసి వెళ్తారు లేదంటే పిల్లలు మొదలైనవారంతా దోచుకుంటారు. ఈ రోజుల్లోనైతే ఎవరూ ఏమీ వినరు కూడా. రెండు పైసలు ఇచ్చినట్లయితే పని అయిపోతుంది. జడ్జిమెంట్ కూడా తప్పుగా ఇచ్చేస్తారు, ఎవరిదైనా నావ మునిగిపోయినా పర్వాలేదని అనుకుంటారు. బాబానైతే సుప్రీమ్ జస్టిస్, సుప్రీమ్ టీచరు, సుప్రీమ్ సద్గురువు అని అంటారు. ఇంకా, సుప్రీమ్ ధర్మరాజు అని కూడా అంటారు. వారి జడ్జిమెంటులో ఏమీ కిందా-మీదా అవ్వజాలదు. డ్రామాలో ఆ విధంగా నిశ్చితమయ్యే లేదు. ఇకపోతే, ఇక్కడైతే ఒకదానిపై ఒకటి చాలా కోర్టులు ఉన్నాయి. కొన్ని చోట్ల అయితే ప్రెసిడెంట్ ది కూడా నడవదు.

తండ్రి అంటారు, ప్రియమైన పిల్లలూ, అశరీరిగా అవ్వాలి. తండ్రితో పాటు వెళ్ళాలి. తండ్రి మార్గదర్శకుడు కదా. వారిని ముక్తిదాత అని కూడా అంటారు. అన్ని టైటిళ్ళు వారివే. పీస్ మేకర్ (శాంతి స్థాపకుడు) కూడా వారే. ఈ రోజుల్లో ఇక్కడ కూడా శాంతి పురస్కారాలు ఇస్తూ ఉంటారు. అశాంతిమయంగా చేసేది మాయ. శాంతి అనేది సత్యయుగంలో మరియు ముక్తిధామంలో ఉంటుంది. నిర్వాణధామంలోనైతే పూర్తిగా శాంతి ఉంటుంది. సత్యయుగంలో కూడా 100 శాతం శాంతి, పవిత్రత, సమృద్ధి ఉంటాయి. పేరే సుఖధామము. దుఃఖధామంలో శాంతి ఎక్కడ నుండి వచ్చింది. సన్యాసులకు కొద్దో గొప్పో శాంతి ఉంది కానీ అది కాకి రెట్ట సమానమైనది. సత్యయుగంలో ఇలా అనరు. ఇక్కడ, రాజ్యం కూడా కాకి రెట్ట సమానమైనది.

బాబా అర్థం చేయిస్తారు - మాయ చాలా చెంపదెబ్బలు వేస్తుంది. లోపల గుటకలు మింగుతూ ఉంటారు. సత్యం చెప్పరు. అవినాశీ సర్జన్ ఎదురుగానైతే చెప్పాల్సి ఉంటుంది కదా లేదంటే పాపాలు పెరుగుతూ ఉంటాయి. అప్పుడు పెద్ద శిక్ష ఉంటుంది. సత్యం చెప్పరు, మరి ఇకముందైనా పాపాలు చేయకండి కదా. అప్రతిష్ఠపాలు చేస్తే దానికి శిక్ష చాలా భారీగా ఉంటుంది. తండ్రి స్వర్గానికి యజమానులుగా చేయడానికి వచ్చారు. ఇందులో ఎవరైతే విఘ్నాలు వేస్తారో, వారు శిక్షకు యోగ్యులుగా అవుతారు. అసురులు విఘ్నాలు వేస్తారు. పిల్లలైన మీరైతే వేయకూడదు. ఇందులోనే పిల్లలైన మీ కళ్యాణం ఉంది. క్రోధం చేసేవారి ముఖం చూడడం కూడా పాపం అయిపోతుంది. చెడు వినకండి... క్రోధం చేసేవారి ముఖాన్ని కూడా చూడకూడదు. లోభము, మోహము కూడా తక్కువేమీ కాదు. చక్రవర్తి అయిన పిల్లవాడు కామము, తండ్రి అయిన సలహాదారుడు క్రోధము. ఈ రెండూ పెద్ద బందిపోట్లు. క్రోధం చాలా అశుద్ధమైన బందిపోటు. ఎవరైతే తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకొని పేరును ప్రసిద్ధి చేస్తారో, వారు సుపుత్రులైన పిల్లలు. ఈ కుమార్తెలు మా కన్నా తెలివైనవారు అని ఈ బాబా అంటారు. శివబాబా కన్నా తెలివైనవారైతే ఎవరూ ఉండజాలరు. తండ్రే పిల్లలను తలపైకి ఎక్కించుకుంటారు. అనంతమైన బాప్ దాదాకు కూడా పిల్లల పట్ల గౌరవం, ప్రేమ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ రాజ్య భాగ్యాన్ని తీసుకోవాలి, సదా సుఖమయంగా అవ్వాలి అని కోరుకుంటారు. తండ్రి అయితే అంటారు, పిల్లలూ, జీవిస్తూ ఉండండి, ఆయుష్మాన్ భవ. తండ్రి ఏదైతే శిక్షణనిస్తారో, దానిని ధారణ చేసి మీపై మీరు కృప చూపుకోండి. శ్రీమతంపై నడుచుకోనట్లయితే, అదృష్టానికి అడ్డు గీత గీసుకుంటారు. శివబాబా పరంధామం నుండి స్వర్గ వారసత్వాన్ని ఇవ్వడానికి వచ్చారని మీకు తెలుసు. ఇక ఎవరు ఎంత పురుషార్థం చేస్తే అంత. ఎంతగా స్వయంపై కృప

చూపించుకుంటారో, అంతగా స్వయాన్ని ఉన్నతంగా చేసుకుంటారు. వికారాల్లోకి వెళ్ళినట్లయితే, దీపము ఆరిపోతుంది. అప్పుడు జ్ఞానమనే నెయ్యి ధారణ అవ్వదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. హృదయపూర్వకంగా సాహెబుపై పూర్తి-పూర్తిగా బలిహారమవ్వాలి. పూర్తి ట్రస్టీలుగా అయి అడుగడుగునా శ్రీమతంపై నడుచుకోవాలి. దేహ సహితంగా అన్నింటినీ మర్చిపోయి ఒంటరిగా అయిపోవాలి.

2. పిల్లలుగా అయిన తర్వాత తండ్రి కార్యంలో విఘ్నాలు వేయకూడదు. అప్రతిష్ఠపాలు చేసే కార్యాలేవీ చేయకూడదు. ఆజ్ఞాకారులుగా, నమ్మకస్థులుగా అవ్వాలి.

వరదానము:- సమయాన్ని మరియు వాయుమండలాన్ని పరిశీలించి స్వయాన్ని పరివర్తన చేసుకునే సర్వుల స్నేహీ భవ

ఎవరిలోనైతే పరివర్తనా శక్తి ఉందో, వారు అందరికీ ప్రియంగా అవుతారు, వారు ఆలోచనల్లో కూడా సరళంగా ఉంటారు. వారిలో మలచుకునే శక్తి ఉంటుంది. వారెప్పుడూ ఇలా అనరు, నా ఆలోచన, నా ప్లాన్, నా సేవ, ఇంత బాగున్నా కానీ ఎందుకు ఒప్పుకోలేదు. ఈ మేరాపన్ (నాది) అనేది వచ్చిందంటే కల్తీ కలిసినట్లు. అందుకే, సమయాన్ని మరియు వాయుమండలాన్ని పరిశీలించి స్వయాన్ని పరివర్తన చేసుకోండి, అప్పుడు సర్వుల స్నేహీలుగా, నంబర్ వన్ విజయులుగా అయిపోతారు.

స్లోగన్:- సమస్యలను నిర్మూలించేవారిగా అవ్వండి, సమస్యా స్వరూపులుగా కాదు.